# నేరస్థుడు



కొండవలస శ్రీనివాసరావు

బాటిల్ కార్కు విప్పి గ్లాసులో వంపిన మందు పొంగువారి చిక్కగా బ్లడ్ బేంకులోని రక్తంలా ఉంది. సుర్యాస్తమయ రవి బింబంకంటే ఎర్రగా ఉందా ద్రవం.

రక్తం త్రాగేపులిలా డాక్టర్ పురుషోత్తం నాయుడుగారు గ్లాసుమీద గ్లాసు రెండు రౌండ్లులాగించి కుర్చీలో వారగిలబడ్డారు.

నుదుటిమీద పట్టిన చమట బిందువులను నాప్‌కిన్‌తో తుడిచారు. చమట పట్టిన శరీరానికి ఫేన్‌గాలి చాలకున్నట్లు "ఉఫ్స్.." ఛాతిమీద నోటితో ఊదుకున్నారు.

బంగళా అంతా నిశ్శబ్దంగా ఉంది. పనివాళ్లు ఎవరింటికి వాళ్లు వెళ్ళిపోయారు. భార్య దివ్యమహాలక్ష్మి లోపలి గదిలో పడుకుని ఉంది. ఉన్న ఒక్కగానొక్కకొడుకు సురేష్ ఏ రోజుకెక్కడ ఉంటాడో తెలీదు.

రాత్రి పదిగంటల సమయం. బైట ఎవరో కాలింగ్ బెల్ వాయిస్తున్నట్టుంది. "ట్రింగ్... ట్రింగ్..." శబ్దం వినిపించింది. "వేళాపాళా లేదా పేషెంట్లకి..." విసుక్కుంటూ లేచి తలుపుతీసారు డాక్టరుగారు.

ఎదురుగా ఓ ముప్పదియేండ్ల యువకుడు నిలుచుని ఉన్నాడు.

"నమస్కారం డాక్టర్‌గారూ..." తడబడే కంఠస్వరంతో అన్నాడా యువకుడు. అతని పేరు సలీం. అతని శరీరం ఎందుకోభయంతో కంపిస్తోంది. శరీరమంతా చమటతో తడిసి జుత్తంతా చెదిరి చింపిరిగా ఉంది.

ఏదో ఆపదలో ఉన్నట్టు కనిపించాడు సలీం.

"నన్ను రక్షించండి డాక్టరుగారు..." అన్నాడు సలీం.

"ఊ... ఏమిటి జబ్బు...?" అడిగారు డాక్టర్‌గారు.

"జబ్బు కాదు సార్... హత్య... హత్యచేశానుసార్..."అన్నాడు సలీం.

సలీం మాటలకు గతుక్కుపడిన డాక్టర్‌గారి తల దిమ్మంతా దిగినట్లయింది.

"హత్యా...? ఎక్కడ...? ఎవరు చేశారు...?" ఆత్రుతగా అడిగారు డాక్టరుగారు.

"నేనేసార్ హత్యచేశాను. ఈ దినం నాలుగు గంటల సమయంలో అరకునుండి ఈ ఊరువస్తూ ఉంటే ఓ యువకుడు అనుకోకుండా ప్రక్కదారి నుండి వచ్చి నేను నడుపుతున్న వేను కడ్డంగాపడ్డాడు సార్... బాగా తాగి ఉన్నాడు సార్. వేన్ నుండి ఎంత తప్పించుదామని ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది సార్. బాగా తాగి ఉన్నందున ముందు చక్రాలక్రింద పడి వున్నపాటున చచ్చిపోయాడు సార్.
అసలతనిది ఆత్మహత్యో... హత్యో తెలీదుకానీ నా భయం కొద్ది ఇలా పారిపోయి వచ్చేసాను సార్" చెప్పాడు సలీం.

"ఎవరైనా చూశారా...?"

"అతనిలాంటి యువకులే కొందరు కొంతదూరంలో ఉన్నారు. వాళ్లెవరూ గమనించినట్టు లేదు. నేను వేను దిగి ప్రక్కనున్నతోపు గుండా పరుగులంకించుకొని ఈ వైపు వస్తున్న లారీని ఎక్కి ఇలా వచ్చేసాను సార్..."

"మరి 'వేన్' ఏం చేశావ్...?"

'అక్కడే వదిలేశాను సార్. అసలు వేను నాది కాదు. ఎవరిదో ప్రైవేట్ వేను అది. సరకు డెలివరీ చేసి వస్తుంటే అదెక్కి వచ్చేశాను సార్"

మరి ఆ వేను డ్రైవరు ఏమయ్యాడు...?"

"ఆ వేను డ్రైవర్ బాగా మందుకొట్టి ఉన్నాడు సార్. వాడు బండి సరిగా నడుపలేకపోతుంటే నేనే స్టీరింగ్ తీసుకొని నడిపించాను. ఆ డ్రైవర్ బాక్ సీటులోకి వెళ్లి పడుకున్నాడు. అంతలోకే ఈ ఏక్సిడెంటు జరిగింది సార్. నన్ను రక్షించండి..." అన్నాడు సలీం వినయంగా.

"నువ్వేం చేస్తుంటావ్..." అసలు ఆ ప్రదేశానికి నువ్వెందుకెళ్లావ్...?" అడిగారు డాక్టర్‌గారు.

"ఈ ఊళ్లో దేవుడమ్మగారి వేనుకు డ్రైవర్‌గా ఉంటు ఉంటున్నాను సార్..."

"ఫాన్సీ షాప్ దేవుడమ్మేనా...?"

"అవునండీ..."'

"నా భార్య పురుడుకని దానికన్న వారింటికి అరకు వెళ్లింది సార్. దాన్ని చూడటానికి వెళ్లిన నేను తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిపోయింది సార్"

"నువ్వు ఏక్సిడెంటు చేయుటం' ఎవరూ చూడలేదన్నమాట..."

"లేద్సర్..."

"అయితే నన్నేం చేయమంటావ్..." అడిగాడు డాక్టర్‌గారు.

"ఏక్సిడెంటు జరిగిన సమయంలో మీ హాస్పిటల్లో ఇన్‌పేషెంటుగా ఉన్నట్టు నాకు సర్టిఫికేటు ఇవ్వండి సార్ అంతే"

"నేను నిర్దోషినౌతాను"

"ఆ మాటతో డాక్టర్ పురుషోత్తం నాయుడుగారి బ్రైను చాలా సునిశితంగా పని చేయనారంభించింది. అతని భృకుటి ముడుతలుపడ్డాయి.

"అయితే నిన్ను నిర్దోషిని చెయ్యాలంటావ్..."

"అవున్సార్... నన్ను ఈ ఆపదనుండి తమరే కాపాడాలి..." దీనంగా అన్నాడు సలీం.

"ఇలా లోపలికిరా..." అంటూ డాక్టరుగారు లోపలి గదిలోకి దారితీసి కుర్చీలో కూర్చున్నారు.

అతనివెంట వెళ్లిన సలీం చేతులు కట్టుకొని డాక్టరుగారి ఎదర నిలుచున్నాడు.

"అలా కూర్చో..." అక్కడే ఉన్న స్టూలు చూపించారు డాక్టరుగారు.

సలీం స్టూలుపై ఒదిగి ఒదిగి కూర్చున్నాడు.

"ఎంత డబ్బు తెచ్చావ్...? విల్సుఫ్లేక్ సిగరెట్టు ముట్టిస్తూ అడిగారు డాక్టరుగారు.

"కొద్దిగానే సార్..." అంటూ ఫేంటు జేబునుండి వందరూపాయల నోట్లు మూడు తీసి డాక్టరుగారి టేబిలుపై పెట్టాడు సలీం.

"మూడువందలేనా...? ఇదేం మామూలు సిక్ సర్టిఫికేట్ అనుకున్నావా...? ఒక నేరస్థుని నిర్దోషిని చేసేందుకు ఇచ్చే సర్టిఫికేటు కనీసం వెయ్యిరూపాయలైనా అవుతుంది" అన్నారు డాక్టర్ పురుషోత్తం నాయుడుగారు.

"అంతమాట అనకండి సార్... నేను మోటారు నడుపుకునే సామాన్య డ్రైవర్ని. నా దగ్గర మీరు అడిగినంత డబ్బులేదు సార్. ఇది ఉంచండి" అంటూ రెండో జేబునుండి రెండువందల రూపాయల చిల్లరనోట్ల కట్ట తీసి ముందుంచిన డబ్బుపై పెట్టాడు సలీం.

"వీల్లేదయ్యా... నిన్ను ఈ నేరం నుండి తప్పించాలంటే నేను చెప్పిన వెయ్యిరూపాయలు

"నన్ను రక్షించండి సార్. మీరు తలచుకుంటే ఇదేం పెద్ద సం కాదు. నేను మీకిచ్చే ఈ ఐదువందల రూపాయల ంటే నాకు మీరుచేసే సహాయం చాలా గొప్పది సార్. నా త్తే మేరకే మీకే డబ్బు ఇస్తున్నాను



అవుతుంది. లేకుంటే శిక్ష అనుభవించు..." అసహనంగా అన్నారు డాక్టరుగారు.

సలీం గభాలున డాక్టరుగారి రెండు కాళ్లను చుట్టేశాడు.

"నన్ను రక్షించండి సార్... మీరు తలచుకుంటే ఇదేం పెద్దపని కాదు. నేను మీకిచ్చే ఈ ఐదువందల రూపాయలకంటే నాకు మీరుచేసే సహాయం చాలా గొప్పదిసార్. నా శక్తిమేరకే మీకీ డబ్బు ఇస్తున్నాను కానీ... మీరు చేయబోయే సహాయానికిది సరికాదు సార్.

"సార్... సార్... నన్ను కాపాడండీ..." దీనంగా కళ్లంట నీరు కారుస్తూ అన్నాడు సలీం.

"సరే... లే.. లే.." అన్నారు డాక్టరుగారు. సలీం డాక్టరు కాళ్లు విడిచిపెట్టి లేచి కళ్లు తుడుచుకొని చేతులు కట్టుకొని నిలబడ్డాడు.

"నీవు ఈ దినం రెండుగంటల నుండి రేపు ఉదయం పదిగంటలవరకు నా డిస్పెన్సరీలో నా ట్రీట్‌మెంటులో ఉంచినట్టు ఈ సర్టిఫికేటు వ్రాసాను. ఓ వారం రోజులవ

వసు ఎవరికంటపడకు. రెండు రోజుల తరువాత నాకు మాత్రం కనిపించు. పొజిషన్ చెపుతాను" డాక్టర్ పురుషోత్తం నాయుడుగారు వ్రాసిన సర్టిఫికేటు సరీంకిచ్చారు.

"ఇక నువ్ వెళ్లు..." అన్న డాక్టరుగారి మాటలకు "మీమేలు మర్చిపోలేను సార్... మీకు అల్లా చల్లగా చూడాలి. మళ్లీ కలుస్తాను" అనిచెప్పి ఆ చీకటిలో కలిసిపోయాడు సరీం. సరీం విడిచిపెట్టివెళ్ళిన డబ్బు తీసి తృప్తిగా టేబిల్ సొరుగులో పెట్టారు డాక్టరుగారు.

ఆ తృప్తితోనే తన ప్రైవేట్ గదిలోకి వెళ్లారు. అక్కడ ఇంతసుక త్రాగివిడిచి పెట్టిన మందుసీసాతీసి ఖాళీ చేశారు.

రాత్రి పన్నెండుగంటలైంది. అప్పటికి ఆ రోజు కార్యక్రమం పూర్తి అయిందనుకొని నిద్ర సుప్రకమించబోతున్న డాక్టరుగారికి తిరిగి కాలింగ్‌బెల్ వినిపించింది.

"మళ్లీ ఎవరొచ్చారబ్బా..." అనుకుని విసుక్కుంటూ వెళ్లి ఎదురుగా తలుపులు తెరిచారు డాక్టరుగారు.

ఎదురుగా వాకిట్లో పోలీస్ వేను ఉంది. యస్.ఐ ముత్యాలరావు "గుడ్‌నైట్ సార్..." అని విష్ చేశాడు.

"ఏమిటిదంతా..." అని చూస్తున్న డాక్టర్‌గారితో.

"ఐయామ్ వేరీ సారీ సార్.. మీ అబ్బాయి వేన్ ఏక్సిడెంట్‌లో చనిపోయాడని తెలియజేయడానికి వచ్చాను. డ్రైవరు పరారిలో ఉన్నాడు. పట్టుకొనే ప్రయత్నం చేస్తూన్నాం" అన్నాడు యస్.ఐ ముత్యాలరావు.

విషయం విన్న డాక్టర్‌గారు నోటమాటరాక నిశ్చేష్టులయ్యారు.

"శవం వేన్‌లో ఉంది, చూడండి సార్... అన్న ముత్యాలరావు మాటకు భారంగా అడుగులేస్తూ వేను దగ్గరగా వెళ్లి శవాన్ని చూసి తన కొడుకు సురేష్ అని తెలుసుకొని ఓ వికృతహాసం చేశారు.

అది పిచ్చి ఎత్తేటప్పుడు వచ్చేనవ్వులా ఉంది.

"అరకువేలీ ఎక్స్‌కర్షన్‌కు వెళ్లిన కుర్రాళ్లలో మీవాడు వేను ఏక్సిడెంటులో చనిపోయాడు సార్. ఇంక్వయిరీ అంతా చేసేసరికి ఇంతరాత్రి అయింది. శవం పోష్టుమార్టం చేయాలి..." అన్నాడు యస్.ఐ ముత్యాలరావు.

తను డబ్బు తీసుకొని సర్టిఫికేటు ఇచ్చిన సలీమే తన కొడుకు హత్యకు కారకుడు కాదుకదా..." అనుకునే సరికి డాక్టరుగారికి వాతం కమ్మినట్టయింది.

"ఆ డ్రైవర్ ఎవరైందీ తెలిసిందా...?" అడిగారు డాక్టర్‌గారు.

"తెలిసింది సార్. ఈ ఊరి దేవుడమ్మగారి వేను డ్రైవర్ సలీం. సలీం వేను డ్రైవ్ చేస్తుండగా చూసిన ఓ వ్యక్తి చెప్పాడు" అన్నాడు ముత్యాలరావు.

"సలీం చేసిన హత్యానేరాన్ని కప్పిపుచ్చేందుకు తనముండి సర్టిఫికేటు తీసుకున్నాడ"ని చెప్పాలని నోరు పెగల్చ ప్రయత్నించిన డాక్టరుగారికి మాట గొంతుమండి బైటకురాలేదు.

"నా కొడుకును చంపిన హంతకుడి నుండి లంచం తీసుకొని అతను నిర్దోషి అని తెలిపే సర్టిఫికేట్ నేనే ఇచ్చాను" యస్.ఐతో చెప్పాలని డాక్టరుగారు ఎంతో ప్రయత్నించారు. కానీ ఒక్కమాట చెప్పలేకపోయారు.

"ఒక నేరస్థుడిని రక్షించేందుకు లంచం తీసుకున్న నేను అంతకంటే నేరస్థుడిని అయ్యాను. అందుకే దేవుడు నా కొడుకునే హత్య చేయించాడు" గట్టిగా అరవాలనుకున్నాడు డాక్టర్.

"ఏమిటండీ డాక్టరుగారు... ఏదో చెప్పాలని సంశయిస్తున్నారు" చెప్పండి అన్నాడు ముత్యాలరావు.

కానీ... అలా అడిగేంతలోనే నిలుచున్న చోటనే కూలబడిపోయారు డాక్టర్ నాయుడుగారు. ✱



### గుర్తు

"ఆడ, మగ ఇద్దరూ పాంట్, షర్ట్ వేసుకుంటే ఎవరెవరో ఎలా గుర్తు పట్టగలవు?" అడిగాడు రమేష్‌ని సురేష్.

"ఏముంది? నోరు మూయకుండా మాట్లాడే మనిషి ...ఆడ! నిశ్శబ్దంగా వినే మనిషి మగ—" చెప్పాడు రమేష్.

—జోకర్ (హైదరాబాద్)

